తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
25- జనవరి
2026
సంపుటి 100
సంచిక 3
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna

# అనర్హులకు ఐఏఎస్ హోదా?

నిబంధనలు బేఖాతం

2022-24 సంవత్సరాలకు 16 మందికి ఐఏఎస్ కన్?ఫర్మ్ చేస్తూ కేంద్రం ఉత్తర్వుల

రిటైర్మెంట్?కు ఆరు నెలల ముందు ఐఏఎస్ కన్?ఫర్మ్

సీనియారిటీ లిస్టు సిద్ధం చేయకుండానే కేంద్రానికి జాబితా

ఏసీబీ, విజిలెన్స్, ఈడీ కేసుల్లో ఉన్నవారికీ ఐఏఎస్ హోదా

అనర్హులకు తాజాగా

ఐఏఎస్ కన్ఫర్మేషన్ ఇచ్చారంటూ ఆగ్రహం

2 లో




# ట్రంప్ వెనుకడుగు!

మిత్రదేశాలపై సుంకాలను రద్దు చేసిన అమెరికా అధ్యక్షుడు

గ్రీన్‌లాండ్ విషయంలో గతంలో

యూరప్ మిత్ర దేశాలను టారీఫ్?లతో బెదిరింపు

అనూహ్యంగా వెనక్కి తగ్గిన వైనం

ఆర్కిటిక్ భద్రతపై నాటోతో కీలక ఒప్పందం కుదిరిందని ప్రకటన

గ్రీన్?లాండ్ సార్వభౌమాధి

కారంపై వెనక్కి తగ్గేది లేదని డెన్మార్క్ స్పష్టీకరణ

2 లో



### బీఆర్ఎస్ హయాంలోనే సింగరేణి

# అప్పులు భారీగా పెరిగాయి

తెలంగాణ ప్రగతిలో భాగస్వాములమవుతాం

సింగరేణి నష్టాల పాపం బీఆర్ఎస్ సర్కారుదే

బొగ్గు కుంభకోణంపై రాష్ట్రం కోరితేనే సీబీఐ విచారణ

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం



హైదరాబాద్, జనవరి 22 తరంగాలు

సింగరేణి విషయంలో సహక రించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి జీ కిషన్?రెడ్డి స్పష్టం చేశారు. బొగ్గు కుంభకోణం అంశంలో సీబీఐ చేత విచారణ చేయించాలని బీఆర్?ఎస్ నేత లు పదే పదే డిమాండ్ చేయడం హాస్యాస్పందంగా ఉందని విమర్శించారు. బీఆర్?ఎస్ హయాంలోనే తెలంగాణలోకి సీబీ ఐ రాకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి నిషేధించారని, ఇప్పుడు మళ్లీ సీబీఐ విచారణ వేయాలని కోరుతున్నారని కిషన్?రెడ్డి మండిపడ్డారు.సింగరేణి విషయం లో కేంద్రానికి ఎలాంటి అజమాయిషీ లేదన్నారు. గురువారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్?రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి అనేది కార్మికులు, ప్రజల ఆస్తి అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగా ణ సీఎం కోరితేనే సీబీఐ విచారణ జరగడానికి ఆస్కారం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా ఉన్న సింగరేణి టెండర్లలో కొత్త కొత్త నిబంధనలు పెట్టి అదనపు భారాన్ని మోపుతున్నారని దుయ్యబట్టారుఒక వేళ కొత్త నిబంధనలు పెట్టినా సెల్ఫ్ డిక్లరేషన్ సరిపోతుం దన్నారు. గత పదేళ్ల బీఆర్?ఎస్ పాలనలో సింగరేణిలో దోపిడి జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ అదే జరుగుతుందన్నారు. ఈ 12 ఏళ్లలో రూ. 47 వేల కోట్లను కార్మికులకు ఇవ్వాల్సి ఉందన్నారు. 'సింగరేణి 8 జిల్లాల్లో విస్తరించి ఉండగా, దీనికి 136 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. గతంలో బొగ్గు ఉత్పత్తిలో అనేక రికార్డులు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయం లో రాష్ట్ర సాధన కోసం సింగరేణి కార్మికులు వీరోచిత పోరాటం చేశారుఆ సమయంలో నేను కూడా తెలంగాణ పోరుయాత్రలో భాగంగా సింగరేణి ప్రాంతాల్లో పర్యటించాను. లాభాల్లో ఉన్న సింగరేణి.. తెలంగాణ రాష్ట్రం

వివరాలు2లో..

### తెలంగాణ ప్రగతిలో

# భాగస్వాములమవుతాం

- దావోస్ ఏ 29 వేల కోట్లు!
- తెలంగాణకు పెట్టుబడుల వరద
- మూడోరోజు గ్లోబల్ కంపెనీలతో కీలక ఒప్పందాలు
- ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్
- 5వేల పెట్టుబడికి ముందుకొచ్చిన యూపీసీ వోల్ట్
- డెయిరీ విస్తరణ, హౌసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుపై గోద్రేజ్ ఇండస్ట్రీస్ చైర్మన్‌తో చర్చ
- రూ. 623 కోట్ల పెట్టుబడికి స్లైడర్‌తో ఎంఓయూ



హైదరాబాద్, జనవరి 22 తరంగాలు

వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2026 దావోస్ సదస్సులో తెలంగాణ రాష్ట్రం మరోసారి తన సామర్థ్యాన్ని చాటుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ బృందం దావోస్ పర్యటనలో ఇప్పటివరకు సుమారు రూ. 29 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. స్టీల్, లైఫ్ సైన్సెస్, ఏఐ, ఏరోస్పేస్, క్లీన్ ఎనర్జీ వంటి కీలక రంగాల్లో అంతర్జాతీయ కంపెనీల నుంచి భారీ ఆసక్తి వ్యక్తమైంది.దావోస్?లో తెలంగాణకు ఇప్పటికే అతిపెద్ద పెట్టుబడి హామీగా రష్మి గ్రూప్ ముం దుకొచ్చింది. రూ. 12,500 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి రా ష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్నది. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి ఇది కీలక మైలురాయిగా ప్రభుత్వం అభివర్ణిస్తోంది. అమెరికాకు చెందిన సర్గాడ్ సంస్థ రూ. 1,000 కోట్ల పెట్టుబడితో ఏరోస్పేస్ ఎంఆర్?వో (మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్హాల్) యూనిట్ ఏర్పాటుకు అంగీకారం తెలిపింది.కాలిఫోర్నియాకు చెందిన బ్లేజ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఆధారిత టెక్నాలజీల్లో తెలంగాణతో సహకారానికి ముందుకొచ్చింది. హైదరాబాద్?ను ఏఐ హ బ్?గా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు కీలకంగా మారనున్నాయి. స్లోవాకియాకు చెంది న న్యూక్లర్ ప్రొడకట్స్ సంస్థ సుమారు రూ. 6,000 కోట్ల పెట్టుబడితో స్మాల్ మా డ్యులర్ రియాక్టర్(ఎస్?ఎంఆర్) ఆధారిత క్లీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఈవోఐ సమర్పించింది. ఇది పూర్తిస్థాయి పెట్టుబడిగా మారితే తెలంగాణ క్లీన్ ఎనర్జీ రంగంలో దేశంలోనే ముందంజ లో నిలవనుంది.ప్రముఖ అంతర్జాతీయ సంస్థ లొరియల్ రూ. 3,500 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్?లో ఏఐ ఆధారిత గ్లోబల్ బ్యూటీ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2,000కు

వివరాలు2లో..

### జమ్మూ కశ్మీర్‌లో

# ఘోర ప్రమాదం

200 అడుగుల లోయలో పడిన ఆర్మీ వాహనం

10 మంది సైనికుల మృతి

గాయపడిన సైనికులు మిలిటరీ ఆస్పత్రికి తరలింపు

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, కేంద్ర రక్షణ మంత్రి



2 లో

### ఉపాధి చట్టం పరిరక్షణకు

# పేదలంతా ఐక్యమవ్వాలి

వీబీ-జీఆర్‌ఎంజికి వ్యతిరేకంగా పార్లమెంట్‌లో పోరాడతాం

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ జనవరి 22 తరంగాలు

కేంద్ర ప్రభుత్వం ఇటీవలి తీసుకొచ్చిన విబి-జిఆర్?ఎంజి చట్టానికి వ్యతిరేకంగా, ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పేదలంతా ఐక్యంగా పోరాడాలని ప్రతిపక్ష నేత రాహుల్? గాంధీ పిలుపు ఇచ్చారు. "మూడు నల్ల వ్యవసాయ చట్టాలను" తీసుకు వరావడం, 'ఎంజిఎన్ఆర్?ఇజిఏ'ను రద్దు చేయడం మోడీ ప్రభుత్వ లక్ష్యాలని ఆయన అన్నారు. విబి-జిఆర్?ఎంజి చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని, దాన్ని వెనక్కి తీసుకోవాలని

వివరాలు2లో..




### తెలుగు రాష్ట్రాల మీదుగా

# అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్



2 లో

# కేటీఆర్‌కు సిట్ పిలుపు



ఫోన్? అక్రమ ట్యాపింగ్? కేసులో నేడు విచారణ

భారాస ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నించే అవకాశం

హైదరాబాద్, జనవరి 22 తరంగాలు

తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ టాపింగ్ కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. మాజీ మంత్రి హరీశ్?రావును మంగళవారం సుదీర్ఘంగా విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. ఇప్పుడు బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కే తారకరామారావుకు నోటీసులు జారీచేసింది. గురువారం కేటీఆర్ సిరిసిల్ల జిల్లా పర్యటనలో ఉండటంతో.. పోలీసులు నందినగర్?లోని ఆయన నివాసానికి వెళ్లి గోడకు నోటీసులు అతికించారు. సీఆర్పీసీ

వివరాలు2లో..

### ముగిసిన

# దావోస్ పర్యటన

వెనుదిరిగిన బాబు బృందం

చివరిరోజు టాటా నవ్స్ చైర్మన్తో చైర్మన్తో భేటీ




2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
శుక్రవారం 23, జనవరి 2026

## ట్రంప్ వెనుకడుగు!

వాషింగ్టన్, జనవరి 22 : గ్రీన్?లాండ్ తమ దేశంలో విలీనం చేసుకునే విషయం లో తీవ్రంగా ప్రయత్నించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా వెనక్కి తగ్గారు. గ్రీన్?లాండ్?ను తమకు అప్పగించాలంటూ యూరప్ మిత్రదేశాలను బెదిరిం చిన ఆయన, ఇప్పుడు తన నిర్ణయాన్ని మా ర్చుకున్నారు. ఆర్కిటిక్ భద్రతకు సంబంధించి నాటోతో ఒక 'భవిష్యత్ ఒప్పందానికి మార్గం' సుగమమైందని, ఈ నేపథ్యంలో యూరప్ దేశాలపై విధించాలనుకున్న సుం కాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనతో నాటో కూటమిలో తలెత్తిన తీవ్ర సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడినట్లయిందిదావోస్?లో అలా.వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ... గ్రీన్?లాండ్ 'హక్కు, టైటిల్, యాజమాన్యం' తమకు కావాలని, అయితే, దాని కోసం సైనిక బలగాలను ఉపయోగించబోమని స్పష్టం చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా వల్లే యూరప్ నిలబడిందని, దశాబ్దాలుగా తాము చేసిన సాయంతో పోలిస్తే గ్రీన్?లాండ్?ను అడగటం చాలా చిన్న విషయమని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ మాటలు నాటో కూటమి పునాదులను కదిలించేలా ఉండటంతో సర్వ త్రా ఆందోళన వ్యక్తమైంఆర్కిటిక్ మహాసముద్రంలో రష్యా, చైనాల నుంచి ఎదు రవుతున్న ముప్పును ఎదుర్కోవాలంటే ప్ర పంచంలోనే అతిపెద్ద ద్వీపమైన గ్రీన్?లాండ్ తమ నియంత్రణలో ఉండటం అత్యవసరమని ట్రంప్ చాలాకాలంగా వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రీన్?లాండ్?ను అప్పగించని పక్షంలో డెన్మార్క్?తో పాటు మరో ఏడు మిత్రదేశాలపై వచ్చే నెల నుంచి 10 శాతం, జూన్ నాటికి 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని హెచ్చరించారు.డెన్మార్క్ దీటుగా.డెన్మార్క్ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో మొదటి నుంచి గట్టిగా నిలబడింది. అమెరికా భద్రతాపరమైన ఆందోళనలపై చర్చకు సిద్ధమే కానీ, గ్రీన్?లాండ్ సార్వభౌమాధికారం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ట్రంప్ బెదిరింపులతో గ్రీన్?లాండ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సం క్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధం గా ఉండాలని ప్రజలకు సూచిస్తూ, ఐదు రోజులకు సరిపడా ఆహారం, నీరు, ఇంధనం వంటి నిత్యావసరాలను నిల్వ చేసుకోవాలని కోరింది. దీంతో అక్కడి ప్రజలు ఆందోళనతో దుకాణాలకు పరుగులు తీశారునాటోతో ఒప్పందంపై స్పష్టత వస్తేనే.తాజా పరిణామాలతో ట్రంప్ టారీఫ్?ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, ఆర్కిటిక్ ప్రాంతంపై పట్టు సాధించాలన్న ఆయన వ్యూహం మాత్రం మారలేదని విశ్లేషకులు భావిస్తున్నారు. నాటోతో కుదిరిన ఫ్రేమ్?వర్క్ డీల్ స్వరూపంపై స్పష్టత వస్తేనే ఈ వివాదం పూర్తిగా సద్దుమణిగినట్లు భావించాలని వారు అభిప్రాయపడుతున్నారు.

### తెలుగు రాష్ట్రాల మీదుగా

## అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

హైదరాబాద్: తెలంగాణకు మరో అమృత్ భారత్? ఎక్స్‌ప్రెస్‌ను కేటాయిస్తూ రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా వెళ్లడం ప్రయాణికులకు ఉపయుక్తం కానుంది. చర్లపల్లి జంక్షన్? నుంచి తిరువనంతపురం మధ్య సూపర్? ఫాస్ట్ రైలును కేటాయించింది. శుక్రవారం తిరువనంతపురం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. తెలంగాణలో నల్గొండ, మిర్యాలగూడ.. ఆంధ్రప్రదేశ్?లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో అమృత్? భారత్? ఎక్స్?ప్రెస్? ఆగనుంది. తెలంగాణకు మరో అమృత్ భారత్? ఎక్స్?ప్రెస్? కేటాయించడం పట్ల.. ప్రధాని మోదీకి కేంద్రమంత్రి కిషన్?రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

27 నుంచి రెగ్యులర్ సర్వీసులు.. రేపట్నుంచే బుకింగ్స్?

చర్లపల్లి – తిరువనంతపురం నార్త్? అమృత్?భారత్? వీక్లీ ఎక్స్?ప్రెస్? రైలు (17041) రెగ్యులర్? సర్వీసులు ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్నాయి. చర్లపల్లి నుంచి మంగళవారాల్లో ఉదయం 7.15 గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2.45గంటలకు తిరువనంతపురం చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో జనవరి 28న (బుధవారాల్లో) ఈ రైలు (17042) తిరువనంతపురంలో సాయంత్రం 5.30గంటలకు బయల్దేరి మరుసటి రోజు రాత్రి 11.30గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది.

# అనర్హులకు ఐఏఎస్ హోదా?

హైదరాబాద్, : ప్రజాప్రభుత్వమని చెప్పుకునే కాం గ్రెస్ పార్టీ పరిపాలనలో ఎవరు ఎంత చేసుకుంటే.. అంత అన్న చందంగా పరిస్థితులు కనపడుతున్నాయి. తాజాగా 16 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఇలా ఐఏఎస్ కన్?ఫర్మ్ అయి న వారిలో చాలా మంది అనర్హులు ఉన్నారని, అయినా.. ఇటు రాష్ట్ర స్థాయిలో పెద్దల ఆశీస్సులు అందుకుంటూ.. ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా అనర్హులకు ఐఏఎస్ హోదా ఇచ్చారంటూ.. అటు రెవెన్యూ శాఖ అధికారుల్లోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తంకావడం గమనార్హంఅనర్హతలు ఇలా..గతంలో రిటైర్డ్?మెంట్ (60 ఏండ్లు)కు 5 ఏండ్ల కన్నా ముందు ఐఏఎస్ కన్?ఫర్మ్ చేయరాదనే నిబంధన ఉండేది. తరువాత దానిని మూడేండ్లకు తగ్గించారు. అయితే తాజాగా ఐఏఎస్ కన్?ఫర్మ్ చేసిన జాబితాలో ఇద్దరు అధికారుల పుట్టిన సంవత్సరం 1966 జూన్?గా ఉంది. అంటే మరో ఆరు నెలల్లో వారు రిటైర్డ్ అవుతారు. మరి వారికి ఎలా వచ్చిందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయిఏసీబీ, విజిలెన్స్, ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలు ఎదుర్కొంటున్న అధికారులకు ఐఏఎస్ కన్?ఫర్మ్ చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి. అయితే తాజాగా కన్?ఫర్మ్ చేసిన జాబితాలో ఒక అధికారి.. గతంలో ఒక మంత్రి వద్ద పనిచేశాడని, ఆయనపై ఈడీ కేసు నమోద య్యి, విచారణ ఎదుర్కొంటున్నారు. మరి ఆయనకు ఎలా ఐఏఎస్ కన్?ఫర్మ్ చేశారనేది కేంద్ర డీవోపీటీ అధికారులకే తెలియాలిఅయితే ఇందులో 'రెడ్డి' ఫార్ములా ప్రయోగించారని, అందుకే రాష్ట్రం నుంచి ఆయన పేరు ఢిల్లీకి వెళ్లిందని, అక్కడ కూడా మేనేజ్ చేయడంతో కేసుల విషయాలను పట్టించు కోకుండా ఐఏఎస్ కన్?ఫర్మ్ అయ్యిందనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. పైగా తాజాగా వరంగల్ జిల్లాకు చెందిన ఒక అధికారి ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. వాస్తవానికి ఆ అధికారి పేరు కూడా ఈ జాబితాలో ఉండేందుకు ప్రయత్నించారని.. అయితే ఏబీసీ కేసు ఉండటంతో.. ఆయన పేరును పక్కనపెట్టారని చర్చ జరుగుతోంది. మరి అలాంటప్పుడు ఈడీ కేసు ఉన్న అధికారికి ఐఏఎస్ కన్?ఫర్మ్ ఎలా చేస్తారంటూ రెవెన్యూ అధికారులే ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ప్రతియేటా ఐఏఎస్ కన్?ఫర్మ్ చేయాలంటే.. సీనియారిటీ లిస్ట్?ను తయారు చేయాల్సి ఉంటుంది. ఇందుకు నోటిఫికేషన్ ఇవ్వాలి. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫైల్ చేయాలి. వాటికి క్లారిఫి కేషన్ తీసుకోవాలి. కానీ ఈ సందర్భంలో మాత్రం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలే దు. జాబితా తయారు చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మా త్రం కేంద్రానికి అధికారుల జాబితా వెళ్లింది. వారికే గుడ్డిగా ఐఏఎస్ కన్?ఫర్మ్?చేస్తూ.. ఉత్తర్వులు వెలువ డ్డాయి. అంటే తెరవెనుక మతలబు ఏం జరిగి ఉంటుందో ఊహించు కోవచ్చు. వాస్తవానికి 1995లో గ్రూప్ 2ఏ కింద (ఏపీపీఎస్?సీ) డిప్యూటీ తాసీల్దారులు (నాన్ గెజిటెడ్)గా కొందరు ఉద్యోగంలో చేరారు. నిబంధనల ప్రకారం గ్రూప్– 2ఏ క్యాడర్ అధికారులకు ఐఏఎస్ కన్?ఫర్మ్ చేయకూడదు. కానీ ప్రస్తుతం ఐఏఎస్ కన్?ఫర్మ్ అయినవారిలో పలువురు అధికారులు గ్రూప్–2ఏ అధికారు లే ఉన్నారు. ఇదెలా సాధ్యం. తెలంగాణ ఏర్పడిన తరువాత గ్రూప్–1 పరీక్షలు నిర్వహించనందున గతంలో గ్రూప్–2ఏ అధికారులుగా జాయిన్ అయిన వారికి ఐఏఎస్ కన్?ఫర్మేషన్ కోసం పంపించామని కొందరు సీనియర్ అధికారులు అనడాన్ని రెవెన్యూ అధికారులు ఎత్తిచూపుతున్నాంపలువురు అనర్హులకు, నిబంధనలను పక్కనపెట్టి, లోపాయికారీగా ఐఏఎస్ కన్?ఫర్మ్ చేశారంటూ మనీష్?తివారీ అనే సుప్రీంకోర్టు న్యాయవాది తాజాగా యూపీఎస్?ఈకి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం.. డిప్యూటీ కలెక్టర్?గా ఏ తేదీన జాయిన్ అయ్యారనేది పట్టించుకోకుండా ఐఏఎస్ కన్?ఫర్మ్ చేశారు. ఉదాహరణగా.. ఒక అధికారి 15.2.2017 నాడు అడ్?హాక్ పద్ధతిలో డిప్యూటీ కలెక్టర్?గా జాయిన్ అయ్యారు. అయితే ప్రస్తుతం ఐఏఎస్ కన్?ఫర్మ్ కోసం సదరు అధికారి జాయినింగ్ తేదీని 1.8.2014 గా చూపెట్టారు. అలాగే మరో అధికారి డిప్యూటీ కలెక్టర్?గా 12.7.2016 నాడు జాయిన్ అయితే.. 2.6.2014గా చూపెట్టారంటూ న్యాయవాది చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పైగా 2014 నుంచి డిప్యూటీ కలెక్టర్ల సీనియారిటీ జాబితాలను తయారు చేయలేదని, ఈ విషయంలో అనేక వివాదాలపై హైకోర్టులోనూ కేసులున్నాయని న్యాయవాది ఫిర్యాదు చేశారు సీసీఎల్?ఏ మెమో , తేది 6.11.2025 ప్రకారం.. డిప్యూటీ కలెక్టర్ల ప్రమోషన్ ప్యానల్లను తయారుచేస్తున్నామని, సీనియారిని జాబితా సిద్ధం చేయాల్సి ఉందని తెలిపారు. కానీ ఐఏఎస్ కన్?ఫర్మ్ చేస్తూ.. జాబితా వచ్చేసింది. మతలబు ఏమిట వీటన్నింటిపైనా విచారణ చేయాలని, కన్?ఫర్మ్?చేసిన అధికారుల జన్మతేదీ, అపాయింట్?మెంట్ తేదీ, డిప్యూటీ కలెక్టర్?గా పదోన్నతి చెందిన తేదీ, సీనియారిటీ జాబితాలను పరిశీలించాలని సదరు న్యాయవాది ఫిర్యాదు చేశారురాష్ట్రం, కేంద్రం స్థాయిలో ఏదో మతలబు16 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించడంపై అనేక ఆరోపణలు వినపడుతున్న నేపథ్యంలో.. అసలు రాష్ట్రం ఎలా జాబితా పంపించింది? కేంద్రం ఎలా ఆమోదించిందనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కానీ వీటన్నింటి వెనుక.. ఇటు రాష్ట్ర స్థాయిలో అటు ఢిల్లీ స్థాయిలోనూ ఏదో మతలబు జరిగి ఉంటుందనే అనుమానాలు మాత్రం బలంగా వినపడుతున్నాయి. వీటన్నింటికీ కేంద్రంలోని డీవోపీటీ సమాధానం చెప్పాం నుంచి సీనియారిటీ జాబితా రూపొందించి.. జాబితాను కేంద్రానికి పంపించారా.. సమాచారమంతా సరిచూసుకున్న తరువాతనే కేంద్రం ఐఏఎస్ కన్?ఫర్మ్ చేసిందా.. లేదా అనేది తేలాల్సి ఉంది. మొత్తానికి ప్రజాప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ హయాంలో మాత్రం.. చేసుకున్నంత వారికి చేసుకున్నంత అనే చర్చ మాత్రం హాట్?హాట్?గా అధికారుల్లో జరుగుతుండటం గమనార్హం.

16 మందికి ఐఏఎస్ హోదా..

2022 నుంచి 2024 సంవత్సరాలకు సంబంధించి మొత్తం 16 మంది తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ అధికారులకు (రెవెన్యూ శాఖ) ఐఏఎస్ కన్?ఫర్మ్ చేస్తూ ఈనెల 21న కేంద్ర ప్రభుత్వం (డీవోపీటీ) ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో 2022 సంవత్సరానికి సంబంధించి మొత్తం 11 మంది అధికారులు, 2023 సంవత్సరానికి సంబంధించి ముగ్గురు, 2024కు సంబంధించి ఇద్దరు.. మొత్తం 16 మంది అధికారులకు ఐఏఎస్ హోదా ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ జాబితా రిలీజ్ అవుతుండగానే ఒక్కసారిగా విమర్శలు మొదలయ్యాయి.పూర్తిగా నిబంధనలు పక్కనపెట్టి.. తమ అనుకున్నవారి జాబితాను కేంద్రానికి పంపించారని, దీనిపై కేంద్రం విచారించకుండానే జాబితాను ఆమోదించి.. ఐఏఎస్ హోదా ప్రకటించినట్టుగా రెవెన్యూ ఉద్యోగులే గగ్గోలు పెడుతున్నారు. మొత్తానికి ప్రభుత్వంలో ఉన్న పెద్దవాళ్ల ఆశీస్సులతోనే ఇలా జరిగిందని.. అనర్హులకే అందలమెక్కించారని విమర్శలు వస్తున్నాయి.

# తెలంగాణ ప్రగతిలో భాగస్వాములమవుతాం

మొదటి పేజీ తరువాయి

పైగా హై–స్కిల్ ఉద్యోగాలు కలగనున్నాయి. దావోస్ పర్యటన ద్వారా తెలంగాణ ప్రభుత్వం 'ఇన్వెస్ట్?మెంట్ ఫ్రెండ్లీ స్టేట్'గా గ్లోబల్ స్థాయిలో తన బ్రాండ్?ను మరింత బలపరుస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఫోర్త్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్దేశంలోనే తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్?గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మూడో రోజు గురువారం మరో కీలక పెట్టుబడిని సాధించింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం దావోస్?లో యూపీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్?తో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారునెదర్లాండ్స్?కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్?కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది.ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. స్నైడర్ ఎలక్ట్రిక్ విస్తరణరాష్ట్రంలో స్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా కం పెనీ తమ యూనిట్లను విస్తరించనుంది. శం షాబాద్, గాగిల్లాపూర్?లో రూ.623 కోట్ల పెట్టుబడితో విస్తరిస్తున్నట్లు వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వేదిక–2026లో సీఎం రేవం త్ రెడ్డి స్నైడర్ కంపెనీ సీఈవో దీపక్ శర్మతో సమావేశమయ్యారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, విద్యుత్ నిల్వ ప్రాజెక్టు లు, గ్రిడ్ ఆధునీకరణ, విద్యుత్ సామర్థ్యం పెంపు, ఇండస్ట్రీయల్ పార్కులు, పట్టణ మౌలిక వసతులకు డిజిటల్ విద్యుత్ నిర్వహణ వంటి అంశాలపై సమావేశంలో చర్చించారుయూనిట్ల విస్తరణతో ఎలక్ట్రికల్ సేఫ్టీకి సంబంధించి ఎయిర్ సర్క్యూట్ బ్రేకర్లు, మోల్డెడ్ కేస్ సర్క్యూట్ బ్రేకర్లు, కాంటాక్టర్లు, పుష్ బటన్ల తయారీ సామర్థ్యం పెరుగనుంది. స్నైడర్ ఎలక్ట్రిక్?కు తెలంగాణలోనే 38 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఉన్నా యి. పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో కృషి చేసిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ. శ్రీధర్ బాబును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఇంధన నిర్వహణ, ఆటోమేషన్, ఈవీ భాగాల తయా రీలో స్మార్ట్ ఫ్యాక్టరీల విస్తరణపై మంత్రులు చర్చించారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్?కు అపూర్వ స్పందన జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫో రం–2026 సమావేశాల్లో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్(టీఏఐ హెచ్)కు అంతర్జాతీయ స్థాయిలో అపూర్వ స్పందన లభిం చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది. బ్రిటన్?కు చెందిన ప్రముఖ విద్యా, పబ్లిషింగ్ సంస్థ పియర్సన్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుందిఒప్పందం ద్వారా తెలంగా ణలో ఏర్పాటు కానున్న గ్లోబల్ ఏఐ అకాడమీకి పియర్సన్ సహకారం అందించనుంది. ఏఐ శిక్షణ, పాఠ్య ప్రణాళిక, లెర్నింగ్ కంటెం ట్, అంచనా విధానాలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్లలో తన నైపుణ్యాన్ని పియర్సన్ ఉపయోగించనుంది. జార్జ్?టౌన్ యూ నివర్సిటీకి చెందిన ఏఐ కోల్యాబ్ సంస్థతో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ కు దుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఆరోగ్య రంగంలో ఏ ఐ ఆధారిత పరిశోధనలు, శిక్ష ణ కార్యక్రమాలు నిర్వహించనున్నారుఅలా గే దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్?తో కుదిరిన ఎంఓయూ ద్వారా స్టార్టప్ల అభివృద్ధికి అవకాశాలు అన్వేషించనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కలిగిన రాష్ట్రం గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఆయన వెంట ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ఉన్నారు. డెయిరీ విస్తరించాలి: గోద్రేజ్ ఇండస్ట్రీస్ చైర్మన్?కు తెలంగాణ మంత్రుల విజ్ఞప్తిప్రపంచ ఆర్థిక వేదిక 2026 సందర్భంగా తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి గోద్రేజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రేజ్?తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు(ఏఐ) వినియోగం, హైదరాబాద్?లో ఉన్న గోద్రేజ్ క్రీమ్లైన్ డెయిరీ ప్లాంట్?ను రూ.150 కోట్ల పెట్టుబడితో విస్తరించే అవకాశాలపై చర్చించారుభారత్ ఫ్యూచర్ సిటీ నివాస ప్రాంతంలో భారీ గృహ నిర్మాణాల ప్రాజెక్టులు చేపట్టే అంశంపై కూడా మాట్లాడారు. ఫ్యూచర్ సిటీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం ప్రభుత్వానికీ, సంస్థకూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ ప్రతినిధులు పేర్కొన్నారు. నాదిర్ గోద్రేజ్?ను హైదరాబాద్?కు రావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

# బీఆర్ఎస్ హయాంలోనే సింగరేణి అప్పులు భారీగా పెరిగాయి

మొదటి పేజీ తరువాయి

ఏర్పడిన తర్వాత క్రమంగా సమస్యల్లో చిక్కుకుంది. ఈ సంస్థలో రాష్ట్రానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటా ఉన్నప్పటికీ, అనేక సంవత్సరాలుగా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంది. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారాలు లేవు. సింగ రేణి బోర్డులో 10 మంది డైరెక్టర్లు ఉంటారు.. వారిలో రాష్ట్రం నుంచి ఏడుగురు, కేంద్రం నుంచి ముగ్గురు ఉంటారు. అన్ని నిర్ణయాలు బోర్డు పరిధిలోనే తీసుకుంటారు' అని కిషన్?రెడ్డి తెలిపారు.కేసీఆర్ కుటుంబం ఆదేశాలే.. 'రాష్ట్ర విభజన తర్వాత సింగరేణి నష్టాల బాట పట్టింది. ఖర్చులు పెరిగాయి, ఆదా యం తగ్గింది. ఇది బీఆర్?ఎస్ నుంచి ఇప్పుడు కాంగ్రెస్?లోనూ కొనసాగుతోంది. నేను కోల్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాదిన్నర అవుతోంది. సింగరేణిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున ఒక కమిటీ ఏర్పాటు చేసి, ఖర్చు తగ్గింపుపై నివేదిక సిద్ధం చేయించాం. ఆ నివేదికపై సింగరేణి అధికారులతో చర్చించాం, సంస్థ ఆర్థిక పరిస్థితిని సమీక్షిం చాంఈ అంశాలన్నింటినీ బోర్డు సమావేశాల్లో డైరెక్టర్లకు వివరించాం. అప్పట్లో నైనీ కోల్ బ్లాక్ అంశంపై ఎలాంటి చర్చ కూడా జరగలేదు. బీఆర్?ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం పూర్తిగా సింగరేణిపై అజమాయిషీ చేసింది. బోర్డు కేవలం నామమాత్రంగా మారింది. టెండర్ల నుంచి చిన్న కాం ట్రాక్టుల వరకు ప్రతిచోటా కేసీఆర్ కుటుంబ ఆదేశాలే అమలయ్యాయి. రాజకీయ జోక్యంతో సింగరేణిని సమస్యల్లోకి నెట్టారు. బీఆర్?ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాల్లో సీఎస్?ఆర్ నిధులను సోఫాలు, స్విమ్మింగ్ పూల్స్ వంటి వాటికి విచ్చలవిడిగా ఖర్చు చేశారు. వారి నియోజకవర్గాలకే నిధులు మళ్లించారు. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో పరిసర ప్రాంతాల అభివృద్ధి, వైద్య శిబిరాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రూ. 1,500 కోట్ల నిధులు ఇప్పటికీ సంబంధిత జిల్లాలకు ఇవ్వలేదు. నిధుల కొరత కారణంగా సింగరేణిలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టలేకపోతున్నారు. పాత యంత్రాలతో పనిచేయడం వల్ల కార్మికులపై అదనపు భారం పడుతోంది' అని కిషన్?రెడ్డి ఆరోపించారు.

సింగరేణి ఇంచార్జ్ ఎండీలతోనే కాలం.. ప్రస్తుతం సింగరేణిలో సుమారు 12 ప్రైవేట్ కంపెనీలు పనిచేస్తున్నాయని, గత బీఆర్?ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా అనేక ప్రైవేట్ సంస్థలకు పనులు అప్పగించారని కిషన్?రెడ్డి తెలిపారు. కానీ ఎవరెక్కడ పనిచేస్తున్నారో కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయ లేదన్నారు. 'బోర్డు సమావేశాల్లో మేము డిస్సెంట్ నోటీసులు ఇచ్చినా, మెజారిటీ రాష్ట్ర ప్రభుత్వానిదే కావడంతో నిర్ణయాలు మాకు చెప్పలేదు.సీఎండీ పదవికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ, నాలుగేళ్ల పరిమితి ఉన్నవారిని ఐదేళ్ల వరకు కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇన్?చార్జ్ సీఎండీలతోనే కాలం గడుపు తూ, ఫుల్ టైం సీఎండీలను నియమించడం లేదు' అని కిషన్?రెడ్డి తెలిపారు.50 శాతం బొగ్గు టీజీ జెన్?కోకు సరఫరా అవుతోంది.. 'సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో సుమారు 50 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన టీజీ జెన్కోకు సరఫరా అవుతోంది. అయితే గత బీఆర్?ఎస్ ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా బకాయిలు చెల్లించకుండా, సింగరేణిని రోడ్డున పడేసేలా వ్యవహరిస్తోంది. దీంతో 8 జిల్లాల ప్రజల జీవనాధారమైన సింగరేణి మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. సింగరేణి ఏ కుటుంబానికి చెందిన ఆస్తి కాదు.ఇది సింగరేణి కార్మికుల రక్తం, చెమటతో నిర్మితమైన సంస్థ. సింగరేణిపై పెత్తనం చేస్తూ కార్మికుల జీవితాలతో ఆటలాడితే చరిత్ర క్షమించని హెచ్చరిస్తున్నాం. గత యూపీఏ హయాంలో భారీ బొగ్గు కుంభకోణాలు జరిగాయి. దీంతో సుప్రీంకోర్టు 216 కోల్ బ్లాక్?ను రద్దు చేసింది. కోల్ బ్లాక్ జాతీయ ఆస్తి అని, అవి తెల్లకాగితాలపై కాకుండా, వేలం పద్ధతిలోనే కేటాయించాలి అని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందిఆ ఆదేశాల ప్రకారం 2015 నుంచి కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కోల్ బ్లాక్ ఆక్షన్ ప్రక్రియను నిర్వహిస్తోంది. ఇప్పటివరకు ఏ ఒక్క కోల్ బ్లాక్లో కూడా చిన్న తప్పిదం జరగలేదు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2025 నాటికి 1 బిలియన్ టన్నుల రికార్డు స్థాయి బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. దేశంలో బొగ్గు కొరత లేదు. దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్?తో 74 శాతం బొగ్గు ఆధారంగానే వస్తోంది' అని వివరించారు. సింగరేణి బొగ్గుకు ధర ఎక్కువ.. 'నాగ్?పూర్?లోని వెస్ట్రన్ కోల్ ఫీల్డ్, సింగరేణి కానీ వెస్ట్రన్ కోల్ ఫీల్డ్లో ఒక టన్ను బొగ్గు ఉత్పత్తిక రూ.1,736 ఖర్చు అయితే, సింగరేణిలో మాత్రం రూ. 2,878 ఖర్చవుతోంది. అంటే 66 శాతం ఎక్కువ ఖర్చు సింగరేణిలోనే జరుగుతోంది. సింగరేణిలో జీ 11 గ్రేడ్ బొగ్గు అమ్మక ధర టన్నుకు రూ.4,088. అదే జీ 11 గ్రేడ్ బొగ్గును వెస్ట్రన్ కోల్ ఫీల్డ్?లో రూ.2,491కే విక్రయిస్తోంది.

# ఉపాధి చట్టం పరిరక్షణకు పేదలంతా ఐక్యమవ్వాలి

మొదటి పేజీ తరువాయి

డిమాండ్ చేశారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా పేద ప్రజలంతా ఏకం కావాలని ఆయన కోరారు. గురువారం నాడిక్కడ జవహర్? భవన్?లో నిర్వహించిన ఎంజిఎన్?ఆర్?ఇజిఎ కార్మికుల జాతీయ సదస్సులో రాహుల్? గాంధీ మాట్లాడుతూ ఎంజిఎన్?ఆర్?ఇజిఎ భావన పేదలకు హక్కులు కల్పించడమేనన్నారు. పంచాయతీ రాజ్? వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని రాహుల్? విమర్శించారు. పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజిఎన్?ఆర్?ఈజిఎ కల్పిస్తే, ఆ ఉద్దేశాన్ని దెబ్బతీయడమే బిజెపి, మోడీ లక్ష్యమన్నారు. "అవసరమైన వారికి పని కల్పించాలనేది ఆలోచన. ఈ పథకాన్ని ప్రభుత్వంలోని మూడవ అంచె పంచాయతీ రాజ్?తో అమలు చేయాలి. హక్కులు అనే పదం ముఖ్యమైనది. పేదలందరికీ ఎంజిఎన్?ఆర్?ఈజిఎ కింద పని చేసే హక్కు ఉంది. ప్రధాని మోడీ, బిజెపి ఆ భావనను పూర్తి రద్దు చేయాలని కోరుకుంటున్నాయి" అని రాహుల్? విమర్శించారు. "కొన్ని కాలం క్రితం మోడీ, బిజెపి మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చారు. ఆ చట్టాలతో రైతులపై దాడి చేశారు. ఇప్పుడు కొత్త చట్టంతో వ్యవసాయ కార్మికులపై దాడి చేస్తున్నారు. అయితే అప్పుడు రైతులు, కార్మికులు అందరూ ఐక్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ఆ



నల్ల చట్టాలను రద్దు చేయించుకున్నారు. వారు మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చినప్పుడు రైతులతో కలిసి వ్యవసాయ కార్మికులు, కార్మికులు కూడా పోరాడారు" అని ఆయన గుర్తు చేశారు. కొత్త చట్టంతో, బిజెపి పాలిత ప్రభుత్వాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత లభిస్తుందని, కేంద్రం పని, నిధుల కేటాయింపును నిర్ణయిస్తుందన్నారు. గతంలో కార్మికులు పొందే వాటిని, ఇప్పుడు కాంట్రాక్టర్లు, బ్యూరోక్రసీకి ఇచ్చారని విమర్శించారు. "వారు (బిజెపి) ఆస్తులు కొంతమంది చేతుల్లో ఉండాలని కోరుకుంటున్నారు. తద్వారా పేద ప్రజలు అదానీ-అంబానీపై ఆధారపడతారు. అదే వారి భారతదేశ నమూనా" అని రాహుల్ గాంధీ విమర్శించారు. నిరంకుశ భారతదేశాన్ని వారు కోరుకుంటున్నారని, రాజుల పాలనలా ఇండియాను మార్చాలని బిజెపి అనుకుంటోందని ధ్వజమెత్తారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్యం, ఓటు హక్కు భావనను అంతం చేయడమే బిజెపి ఆలోచన అని విమర్శించారు. విబి-జిఆర్?ఎంజి చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ఎంజిఎన్?ఆర్?ఈజిఎను హక్కుల ఆధారిత చట్టంగా దాని అసలు రూపంలో పునరుద్ధరించాలని, పని చేసే హక్కు, పంచాయతీల అధికారాలపై దాడి ఆపాలని డిమాండ్? చేశారు. పేద ప్రజల పని హక్కును కేంద్రం హరిస్తూ, ఆధునిక భారత్?ను విచ్ఛిన్నం చేయాలని కుట్ర జరుపుతోందని ఆరోపించారు. కేంద్రాన్ని అడ్డుకునేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలబడినప్పుడే కేంద్రం వెనక్కి తగ్గుతుందన్నారు. కేంద్రం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకుని ఎంజిఎన్?ఆర్?ఈజిఎను పునరుద్ధరించేంత వరకూ తాము పోరాడతామని చెప్పారు. దీనిపై పార్లమెంటు బడ్జెట్? సమావేశాల్లోనూ పోరాటం సాగిస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్? నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన దావోస్ పర్యటన



అమరావతి : పెట్టుబడుల సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బృందం జరిపిన దావోస్ పర్యటన గురువారం ముగిసింది. ఈ నెల 19వ తేదిన ఈ పర్యటన ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ బృందం శుక్రవారం హైదరాబాద్కు చేరుకోనుంది. తమ పర్యటన విజయవం తంగా ముగిసినట్లు చంద్రబాబు ప్రకటించారు. చివరి రోజు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్తో ముఖ్యమంత్రి మర్యాద పూర్వక భేటీ నిర్విహించారు. తన పర్యటన వివరాలను, సాధించిన ఫలితాలను ఆయనతో పంచుకున్నారు. అంతర్జా తీయ పారిశ్రామిక వేత్తలు, ప్రముఖులకు తాను వివరించిన అంశాలను కూడా చంద్రశేఖరన్కు చెప్పారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణపై చర్చించేందుకు ప్రత్యేకంగా అధికారుల బృందంతో చర్చిద్దామని ఈ సందర్భంగా చంద్రశేఖరన్ చెప్పారు. రాష్ట్రంలో ఏర్పాటుచేసే మూడు స్పోర్ట్స్ సిటీల్లో పెట్టుబడులకు ఆలోచన చేయాలని, టాటా గ్రూప్ చేపట్టిన పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేయాలని చంద్రాబు కోరారు. ఈ పర్యటనలో రాష్ట్రంలో డ్రోన్ అంబులెన్సుల తయారీ, ఫార్మా, ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ఉద్యోగాల కల్పన, గూగుల్ డేటా వంటి అంశాల ద్వారా జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ, పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు బృందం కోరింది ఇక ఏఐ రంగంలో పది లక్షల మంది యువతకు రాష్ట్రంలో శిక్షణ ఇవ్వాలన్న విజ్ఞప్తికి కూడా సానుకూలంగానే ఏఐ అకాడమీ నుంచి సంకేతాలు రావడం విశేషం. అయితే పెట్టుబడులపైనే స్పష్టమైన హామీలు రాలేదని, దీనిపై తరువాత కాలంలో మరోసారి చర్చలు నిర్వహించాల్సి ఉంటుందని చెబుతు న్నారు. పరిశీలనలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్: లోకేశ్చిన్నారులకు సోషల్ మీడియాను బ్యాన్ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ చెప్పారు. గురువార నాడు దావోస్లో ఆయన ' బ్లూమ్బెర్గ్ తో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అధ్యయనం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 'ఒక నిర్దుష్ట వయసు కంటే తక్కువ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం.' అని ఆయన అన్నారు. దావోస్ లోకేశ్ భేటీ అయ్యారు. అనంతరం 'పెట్టుబడుల కోసం వేర్వురు రాష్ట్రాలుగా పోటీ పడినా తెలుగు రాష్ట్రాలు కలిసి కట్టుగా దేశంలోనే నంబర్వ న్గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం' అని సోషల్మీడియా ఖాతాలో లోకేశ్ పోస్టు చేశారు.

# మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 22, తరంగాలు:జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో ముస్లిం మతపెద్దలతో ఏర్పాటు చేసిన మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాల సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని 2026- 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ పోస్టర్ ను ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ లోకి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ 6,7,8 వ తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీలకు కేవలం ముస్లిం మైనారిటీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 5వ తరగతిలో 75 శాతం సీట్లు ముస్లిం మైనారిటీలకు , 25 శాతము సీట్లు ఇతరులకు రిజర్వ్ అయినాయని తెలిపినారు. అభ్యర్థులు https://tgmreist-langana.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఫిబ్రవరి 28 వరకు 5వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం లోకి దరఖాస్తు చేయాలని కోరినారు. ముస్లిం విద్యార్థులకు నేరుగా మరియు మైనారిటీయేతర విద్యార్థులకు లక్కీ డిప్ ద్వారా ఐదవ తరగతిలోకి సీట్లు కేటాయిస్తామన్నారు. తొర్రూరు




డోర్నకల్ పట్టణములో బాలికలకు మైనారిటీ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలు కలవని , బాలికలు అక్కడ కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మైనారిటీ గురుకుల కాలేజీ ప్రిన్సిపల్ యం .డి. రహీం హుస్సేన్ , మాశీర కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్, జాకీర్ హుస్సేన్, వాహెద్, వక్ఫ్ బోర్డు సభ్యులు అలీం పాషా , సయ్యద్ ఇన్న, నదీమ్ ఖాన్, షేక్ చాంద్, అఖిల్ ఉల్లా , యూసఫ్,యం.డి. అఫ్సర్, యం.డి. సాబీర్ అలీ, ఇబ్రాహీం, ఇస్మాయిల్ నాయక్ ,షకీల్ తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన ఇండిపెండెంట్ కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి బొమ్మెర నరేందర్

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి..



చెన్నారావుపేట జనవరి 22 తరంగాలు

ఇండిపెండెంట్ కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి బొమ్మెర నరేందర్ తో పాటు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.. చెన్నారావుపేట మండలం ఉప్పరపెల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బొమ్మెర నరేందర్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసారు... గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నామని వారు అన్నారు.. ఆయన తో పాటు 30 కుటుంబాలు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వార్డు సభ్యుడు వట్టే తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో చేరగా వారికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారు పేర్కొన్నారు.. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ క్లస్టర్ ఇంచార్జ్ తప్పేట రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమీనాబాద్ ఉప సర్పంచ్ బండి హరీష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి, మేడిపెల్లి అశోక్,వార్డు మెంబెర్స్ సమ్మెట భిక్షపతి,వట్టే రవికిరణ్ రెడ్డి, కుక్కల సాంబరాజు, మహేందర్ రెడ్డి,స్వామి,పులి సారయ్య సీనియర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..



# కేటీఆర్‌కు సిట్ పిలుపు

మొదటి పేజీ తరువాయి

సెక్షన్ 160 కింద ఈ నోటీసులు జారీచేసినట్లు సిట్ అధికారులు పేర్కొన్నారునేడు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయం పోలీస్?స్టేషన్?లో విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని స్పష్టంచేశారు. కేటీఆర్ విచారణకు సహకరిస్తారని బీఆర్?ఎస్ పార్టీ అడ్వొకేట్ సోమ భరత్ స్పష్టంచేశారు. చట్టాన్ని గౌరవిస్తూ శుక్రవారం ఉదయం కేటీఆర్ విచారణకు హాజరవుతారని చెప్పారు. ఈ కేసులో చట్టబద్ధంగానే న్యాయపోరాటం చేస్తాం అన్నారు. మాజీమంత్రి హరీశ్?రావును సిట్ అధికారులు మంగళవారం సుమారు ఏడున్నర గంటల పాటు ప్రశ్నించిన విషయం తెలిసిందేఆ విచారణలో నిందితులు ప్రభాకర్?రావు, ప్రణీత్?రావు, శ్రవణ్ రావులతో ఉన్న సంబంధాలు, ఫోన్ టాపింగ్ ద్వారా సేకరించిన సమాచారం, రాజకీయ ప్రత్యర్థులపై నిఘా వంటి అంశాలపై ఆరా తీశారు. అయితే హరీశ్?రావు చాలా ప్రశ్నలకు సమాధానాలు దాటవేశారని సమాచారం. ఆ విచారణలో వచ్చిన కొన్ని అంశాల ఆధారంగానే ఇప్పుడు కేటీఆర్?కు నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. బీఆర్?ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఐటీ, పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ప్రమేయం ఈ వ్యవహారంలో ఉందనే కోణంలో సిట్ దర్యాప్తు చేస్తోంది.

## తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన పడమటి గూడెం సర్పంచ్...



నర్సింహులపేట జనవరి 22 తరంగాలు:

నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి వార్డు సభ్యులు యాకన్న మండల తాసిల్దార్ రమేష్ బాబుకు ప్రభుత్వ భూములను గుర్తించాలని వినతిపత్రం అందజేశారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహిళా సంఘాలకు గ్రామ వివో లకు భవనాలు కేటాయించిన సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ భూములను గుర్తించాలని వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పలయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని గ్రామంలో మహిళలకు కేటాయించిన భవనాలలో ప్రభుత్వ భూమిని కేటాయించి ప్రభుత్వానికి అండగా ఉండాలని వారు కోరారు

## ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేయాలి

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్., ఐపీఎస్.**



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 22, తరంగాలు:మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆధ్వర్యంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్?ఐలు మరియు ఇతర పోలీస్ అధికారులతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు పురోగతి మరియు కోర్టు ఫలితాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నేరాల గుర్తింపు మరియు డిటెక్షన్?లో సీసీ కెమెరాల వినియోగంపై చర్చించారు. కీలక ప్రాంతాలు మరియు సున్నిత ప్రాంతాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన పెండింగ్ కేసులు, డిటెక్టెడ్ కేసులు మరియు కన్విక్షన్ సాధించిన కేసుల పురోగతిని సమీక్షించారు. తీవ్రమైన మరియు వివాదాస్పద కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు జరిపి, బలమైన సాక్ష్యాలతో చార్జ్ షీట్లు దాఖలు చేయడం ద్వారా కోర్టుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్ కేసుల తగ్గింపును లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కేసులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమ రవాణా, నిల్వ మరియు విక్రయాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని, అంతర్ జిల్లా మరియు అంతర్ రాష్ట్ర స్థాయి సమన్వయంతో దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్?ను మరింత పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. రాత్రి వేళల్లో పట్టణాలు, గ్రామాలు, హైవేలు, ఒంటరి ప్రాంతాలు మరియు సున్నిత ప్రాంతాల్లో నిరంతర గస్తీ నిర్వహించడం ద్వారా నేరాలను ముందుగానే నివారించాలని, ప్రజల్లో భద్రతా భావన పెంపొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్ శాఖలోని అన్ని స్థాయిల అధికారుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని తెలిపారు. ఫీల్డ్ పోలీసింగ్, దర్యాప్తు మరియు ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అనంతరం వివాదాస్పద కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి కోర్టుల్లో కన్విక్షన్లు సాధించిన పోలీస్ అధికారులకు అభినందన పత్రాలు అందజేశారు.

# ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**మాజీ ఎంపీ నామ**

**వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పలు కుటుంబాలకు పరామర్శ**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 22 తరంగాలు : తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నాడు వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. పర్యటనలో భాగంగా కారేపల్లి మండల వాస్తవ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జడల వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి సతీమణి మాజీ ఎంపీటీసీ జడల వసంత, కుమారుడు జడల కళ్యాణ్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు, అధైర్యపడొద్దు అండగా ఉంటామన్నారు. తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు మన మధ్య లేకపోవటం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. అనంతరం కారేపల్లి మండలం గాదపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచెపల్లి కృష్ణారెడ్డి బుధవారం నాడు మరణించిన



విషయం తెలుసుకుని ఆ గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అలానే రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, దిశా కమిటి మాజీ సభ్యులు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతల దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అక్కడ నుండి ఖమ్మం చేరుకొని వీడియోస్ కాలనీ నందు ఇటీవల మరణించిన మోతుకూరి పుల్లయ్య నివాసానికి వెళ్లి వారి కుమారుడు గోపాలరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ వెంట రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పిన్ని కోటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, ముత్యాల సత్యనారాయణ, వున్నం వీరేందర్, రమేష్, రావూరి శ్రీను, బత్తుల శ్రీను, డి రవీందర్, మోతుకూరి పాపారావు, సిరిపురపు సంపత్, కనకమేడల గోపాల కృష్ణమూర్తి, వెంగళం శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, అన్వేష్, కనగళ్ళ శ్రీకాంత్, రామకృష్ణ, నునావత్ రవి, లక్ పతి, రేగళ్ల కృష్ణప్రసాద్ లతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణ



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 22,(తరంగాలు): మండలంలోని హిమ్మత్ నగర్ వాలీబాల్ యూత్ ఆధ్వర్యంలో హిమ్మత్నగర్ జడ్ పి హెచ్ యస్ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులక పదవ తరగతి పరీక్ష మెటీరియలు అందజేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని యూత్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సొంత ఖర్చులతో పరీక్షలు పంపిణీ చేయడం యువతకు పూర్తి దయకమని అన్నారు. గ్రా మంలో సైతం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు యువత ముందు మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాశిం చారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు పిట్టల నాగరాజు, ఉపాధ్యక్షుడు చిడిమిళ్ళ మల్లన్న, అధ్యక్షులు వెంకటేష్, యూత్ సభ్యులు సాంబరాజు, రంజిత్, కాళోజీ ,నాగ రాజు, శివమణి, నితిన్, నవీన్, పూర్ణచందర్, వినోద్, రాకేష్, శ్రీధర్, వెంకన్న పాల్గొన్నారు. ల

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం సర్పంచ్ శుభాస్



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 22,(తరంగాలు): మండలం లోని షాపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచి తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యల గురించి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల గురించి వార్డు సభ్యులతో చర్చించడం జరిగింది . సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఇటీవల వార్డు సభ్యుడుగా ఎన్నికైన ఎనిమిదో



వార్డ్ సభ్యులు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేయగా వారిని సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమతా, రాజు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి-గ్రామాల్లో పారిశుద్ధ్యం, రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్లు, ఎంపిడివోలతో సమీక్ష**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 22 తరంగాలు : ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తహాశీల్దార్లు, ఎంపిడివోలతో రెవెన్యూ సమస్యలు, గ్రామాల పారిశుద్ధ్యంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అధికారులు ప్రజల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఉదయాన్నే అధికారులు క్షేత్ర సందర్శనలు చేయాలన్నారు. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులు 30 శాతం పారిశుద్ధ్యానికి, 30 శాతం త్రాగునీటి సరఫరాకు కేటాయించాలన్నారు. అన్ని గ్రామాల్లోని ట్రాక్టర్ లు పనిచేయు విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్లను ఏ రోజుకారోజు పరిష్కరించాలన్నారు. స్లాట్ల పెండింగ్ ఉండరాదని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పిదప 45 రోజుల్లో గ్రౌండింగ్ కాని యెడల, అట్టి వాటిని రద్దు చేసి, ఎమ్మెల్యే ల దగ్గర తాజా ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఇట్టి రద్దు విషయంలో మరీ నిరుపేదలు ఉండి, ఆర్థికంగా కట్టుకోలేని వారున్నచో స్వయం సహాయక సంఘాల నుండి రుణం ఇప్పించే విధంగా సహకరించి, వారికి తోడ్పాటు అందించాలన్నారు. భూభారతి పోర్టల్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమయానికి లాగిన్ అవ్వాలని, లాగిన్ కాకుండా స్లాట్ లను క్యాన్సిల్ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. బుక్ అయిన స్లాట్లన్నీ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. భూ భారతి లో 60 రోజులకు పైబడి దరఖాస్తులు పెండింగులో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులు ఆన్లైన్లో అప్ డెట్ వెంట వెంటనే చేయాలన్నారు. తహాశీల్దార్లు వారి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర



ఆవశ్యకత లపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సమస్యలుంటే వెంటనే దృష్టికి తేవాలన్నారు. 22ఏ భూముల విషయంలో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు.

జిల్లాలో 300 మంది లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో 5 పెద్ద సర్వే నెంబర్లను తీసుకొని సర్వే ప్రక్రియ చేయాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పిఓటి, అసైన్డ్, సీలింగ్, పోరంబోకు తదితర ఎంత విస్తీర్ణంలో ఉన్నది లెక్క తేల్చాలన్నారు. జిల్లాలో ప్రతి మండలం నుండి 3 గ్రామాల చొప్పున 70 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అభివృద్ధి పనులకు భూ సేకరణ త్వరితగతిన చేయాలన్నారు. చింతకాని లో నర్సింగ్ కళాశాల, మధిర లో ఐటి హబ్ కు స్థల కేటాయింపు వెంటనే చేయాలన్నారు. ల్యాండ్ పార్సిల్ లను గుర్తించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం, నిర్లిప్తత ను సహించేది లేదని, ప్రాధాన్యత అంశాలపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, అంశాల పరిష్కారం పై అధికారుల పనితీరును అంచనా వేయనున్నట్లు, పనితీరులో వెనుకబడ్డ వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస రావు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి భవిష్యత్తు మార్గానికి పునాది.

**కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**



కల్వకుర్తి జనవరి 22 తరంగాలు ప్రతినిధి కడ్తాల్ మండలంలోఏ.ఎన్.గ్రాండ్ హోటల్ ప్రారంభోత్సవంలో మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ సేవ్య బావోజి తో కలిసి ఏ.ఎన్.గ్రాండ్ హోటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగడం ఎంతో గొప్ప విషయమని చేస్తున్న వృత్తిని దైవంగా భావిస్తే ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపైఆధారపడకుండా వ్యాపార రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు. కడ్తాల్ స్థానికులకు నాణ్యమైన భోజనాన్ని కుటుంబ వాతావరణంలో అందించాలనే లక్ష్యంతో ఏ.ఎన్.గ్రాండ్ హోటల్ యజమాని నరేష్



ఏఎన్ గ్రాండ్ హోటల్ పెట్టడం జరిగిందని తెలుగు సాంప్రదాయ వంటకాల ఘనతను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో హోటల్ యజమానులు కడ్తాల్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ ఏ.ఎన్. గ్రాండ్ హోటల్ ప్రత్యేక వంటకాలు రాయలసీమ కారం ఆంధ్ర వంటకాల పులుపు తెలంగాణ గ్రామీణ రుచుల సమేతంగా ఇక్కడి వంటకాలు ప్రత్యేకమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ. మాజీ డైరెక్టర్ లాయక్ అలీ. నాయకులు ఆసిఫ్ అలీ. కోటియా. పాండు. నాగార్జున. రాజు. గణేష్. శంకర్. శీను. అమర్ సింగ్. జైమేకలు. తదితరులు పాల్గొన్నారు

# ఏదులాపురం లక్ష్యం,నంబర్ వన్ సంకల్పం

**నారీ శక్తికి నీరాజనం..పాలనలోనూ మహిళలకే అగ్రతాంబూలం**

**రూ. 62.77 లక్షల సీఎంఆర్ఎఫ్**

**చెక్కుల పంపిణీలో తుంబూరు దయాకర్ రెడ్డి**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 22 తరంగాలు : పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడుగులు వేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే 'నంబర్ వన్' గా తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి కృషి చేస్తున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్?ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 178 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఖమ్మం రూరల్ మండలంలోని 105 మంది లబ్ధిదారులకు రూ. 32,63,000 విలువైన చెక్కులను, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు రూ. 30,14,000 విలువైన చెక్కులను అందజేశారు. అభివృద్ధి బాధ్యత మంత్రి పొంగులేటిది! ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏదులాపురంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే, ఆ ప్రాంతాన్ని రాష్ట్రం యావత్తు గర్వించేలా అభివృద్ధి చేసే బాధ్యతను మంత్రి పొంగులేటి స్వయంగా తీసుకుంటారని భరోసా ఇచ్చారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ కృషిమహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నిర్వచనం చెబుతోందని దయాకర్ రెడ్డి కొనియాడారు. బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆగకుండా, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను సైతం మహిళలకే అప్పగించిన ఘనత తమ



ప్రభుత్వానిదేనన్నారు. కేవలం ఓటర్లుగానే కాకుండా, మహిళలను పాలకులుగా చేయాలన్న సంకల్పంతోనే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో చైర్మన్ సీట్లలో మెజారిటీ స్థానాలను వారికే రిజర్వ్ చేసినట్లు గుర్తుచేశారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ఇచ్చి ముగ్గు పోసిన రాములు యాదవ్,

కల్వకుర్తి. జనవరి22. తరంగాలు ప్రతినిధి కల్వకుర్తి నియోజకవర్గం లోని జూపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇండ్ల కార్యక్రమం లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి ఇంద్రమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ కాపీని సనా బేగం కు ఇచ్చి ముగ్గు వేసిన జూపల్లి రాములు యాదవ్. వెంకటయ్య యాదవ్. సర్పంచ్ అనూష జగపతి. జూపల్లి ఇంచార్జ్ సెక్రటరీ వినోద్ కుమార్. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదవారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి దారులకు విడతల ద్వారా లబ్ధి చెందే విధంగా పేదవారి స్వంత



ఇంటి కలను నిజం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డికిధన్యవాదాలు అనిచెప్పారు. ఈకార్యక్రమంలో ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారులు. నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి ఆస్త్రం...



### చోరీ కేసులో నిందుతుడు

# అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

### చింతకాని ఎస్సై వీరేందర్




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 22 తరంగాలు : చోరీ కేసులో నిందుతుడిని అరెస్ట్ రిమాండ్ కు తరలించినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు.వందనం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ రావు అతని కుటుంబ సభ్యులతో ఈనెల 15 తారీకు నాడు తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి 20వ తారీకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండగా గమనించి ఎవరో దొంగలు పడ్డారని ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు వస్తువులు వెండి వస్తువులు కొంత నగదు మరియు టీవీ కనిపించకపోవడంతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి అట్టి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులలో ఒక వ్యక్తిని ఈరోజు చింతకాని ఎస? తన సిబ్బందితో వందనం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా దొంగతనం చేసిన సొమ్ముతో ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తి కాకరకాయల నరేష్ (వందనం గ్రామం) అను వ్యక్తి పారిపోతుండగా పట్టుకొని అతని వద్ద నుండి దొంగతనం చేసిన వస్తువులను రికవరీ చేసి అతని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. మరో నిందితుడు కందుకూరి సోమాచారి (సత్తుపల్లి) పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు చెందించిన ఎస్సై ఎన్. వీరేందర్, ఏఎస? లక్ష్మణ్ చౌదరి, హెచ్ సీ.రాములు హెచ్ సీ.శ్రీనివాస్ పిసి.గజేంద్ర పిసి. శ్రీనివాస్ వైరా ఇంచార్జ్ ఏసీపీ వసుంధర యాదవ్ అభినందించారు.

## ప్రతాపచారి పార్ధీవ దేహానికి నివాళులర్పించిన సంజీవరెడ్డి



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 22,తరంగాలు:నారాయణ పురం గ్రామంలోని మృతుడి స్వగృహంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాపచారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఆర్టీఏ మెంబర్ రావుల మురళి, మాజీ సర్పంచ్ ఎలిమినేటి రవీందర్,ఉపసర్పంచ్ గుగులోత్ లచ్చు నాయక్ ఉన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మృతి..




కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా ,ప్రతినిధి, జనవరి. 22, తరంగాలు :కేసము ద్రం మండలంలోని నారాయణ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దురుసోజు ప్రతా పచారి గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన స్వగృహం వల్ల గుండె నొప్పి రావడంతో వెంటనే అకస్మాత్తుగా ప్రైవే ట్ వాహనంలో మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించడంతో వైద్యులు వెంటనే గుర్తించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు , భార్య ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం జరి గింది. చిన్న కూతురు రమ్య కి వివాహము జరగలేదు.

హైదరాబాద్లో సాఫ్ట్వేర్ గా పనిచేస్తున్నారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

### కేబీ ఆర్ట్ చిల్డ్రన్స్ క్లినికల్ నూతన హాస్పిటల్ను ప్రారంభించిన

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

డోర్నకల్ ఆర్సి జనవరి 22 తరంగాలు

హైదరాబాద్ నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేబీ ఆర్ట్ ఉ చిల్డ్రన్స్ క్లినికల్ నూతన హాస్పిటల్?ను గురువారం ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, చిన్నారులకు మరియు సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో ఈ హాస్పిటల్ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తుందని తెలిపారు.ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రైవేట్ వైద్య సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు



అందించాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు, వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ లను ఘనంగా సన్మానించిన రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.

కల్వకుర్తి.జనవరి 22. తరంగాలు ప్రతినిధి

అమంగల్ మండలం శెట్టిపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్?గా ఎన్నికైన తెలగమల్లజంగమ్మవెంకటయ్యఉపసర్పంచ్?గా ఎన్నికైన బాలాగోని కృష్ణ ప్రసాద్ ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సాల్వాతో ఘనమైన సన్మానం చేయడం జరిగింది.ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృదే లక్ష్యంగా ముందుకెళ్లాలని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని తన తరపున గ్రామ అభివృద్ధికి ఎలాంటి





సహాయసహకారాలుకావాలన్నా ఎల్లప్పుడూ అందించడానికి తను ఉంటానని ఆయన అన్నారు.శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్లు గోలి శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే తమ గ్రామంలో ఈనెల అనగా23-01-2026నుండి28-01-2026 వరకుజరగనున్న శ్రీ శ్రీ శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్?తో పాటు గ్రామ నాయకులు కలిసి గోలి శ్రీనివాస్ రెడ్డి కి అధికారిక ఆహ్వానపత్రికనుఅందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, పార్వతులు, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

### అమీనాపురం బండి బాలరాజు కుటుంబానికి రూ.38,600 ఆర్థిక సహాయం

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి.22, తరంగాలు:అమీనాపురం గ్రామానికి చెందిన బండి బాలరాజు ఇటీవల మృతి చెందడంతో, ఆయనతో కలిసి చదువుకున్న 1993--94 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.బ్యాచ్ సభ్యులు సేకరించిన రూ.38,600/- మొత్తాన్ని బాలరాజు కూతుళ్లు అనూష, శివాని మరియు భార్య మంజులకు అందజేశారు. ఈ కార్యక్రమం 1993--94 బ్యాచ్ అధ్యక్షుడు నల్లతీగల రవి సూచనలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి రామడుగు ధర్మచారి, ఎస్.కె. అప్జల్, కమటం స్వామి, రాము, వీరభద్రాచారి,



కరుణాకర్, సుధాకర్, శంకర్, సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు. మిత్రుడి కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా ఉంటామని వారు తెలిపారు.

## చోరీ కేసులో నిందుతుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు




### చింతకాని ఎస్సై వీరేందర్

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 22 తరంగాలు : చోరీ కేసులో నిందుతుడిని అరెస్ట్ రిమాండ్ కు తరలించినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు.వందనం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ రావు అతని కుటుంబ సభ్యులతో ఈనెల 15 తారీకు నాడు తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి 20వ తారీకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండగా గమనించి ఎవరో దొంగలు పడ్డారని ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు వస్తువులు వెండి వస్తువులు కొంత నగదు మరియు టీవీ కనిపించకపోవడంతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి అట్టి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులలో ఒక వ్యక్తిని ఈరోజు చింతకాని ఎస? తన సిబ్బందితో వందనం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా దొంగతనం చేసిన సొమ్ముతో ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తి కాకరకాయల నరేష్ (వందనం గ్రామం) అను వ్యక్తి పారిపోతుండగా పట్టుకొని అతని వద్ద నుండి దొంగతనం చేసిన వస్తువులను రికవరీ చేసి అతని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. మరో నిందితుడు కందుకూరి సోమాచారి (సత్తుపల్లి) పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు చెందించిన ఎస్సై ఎన్. వీరేందర్, ఏఎస? లక్ష్మణ్ చౌదరి, హెచ్ సీ.రాములు హెచ్ సీ.శ్రీనివాస్ పిసి.గజేంద్ర పిసి. శ్రీనివాస్ వైరా ఇంచార్జ్ ఏసీపీ వసుంధర యాదవ్ అభినందించారు.

## రోడ్డు భద్రతే లక్ష్యంగా “అరైవ్ అలైవ్”' కార్యక్రమం

### ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 22 తరంగాలు : రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన‘అరైవ్ అలైవ్’ అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ చైతన్య కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.లఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన




అత్యంత అవసరమని భావించి ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా జరిగిన ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం

### సమాలోచన జాతీయ సదస్సు




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 22 తరంగాలు : ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 21, 22 తేదీల్లో ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం సమాలోచన రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా జరిగింది. రెండు రోజులుగా దాదాపు 15 సెషన్లుగా సుమారు 200 మంది ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం పై పరిశోధనా పత్రాలను సమర్పించారు. దాదాపు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వెయ్యి మందికి పైగా అతిథులు, పుర ప్రముఖులు సాహితీ ప్రియులు, కవులు, రచయితలు, విద్యవేత్తలు, రాజకీయ నాయకులు, కళాకారులు పాల్గొన్నారు . మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థినులు ఎంతో ఆసక్తితో పాల్గొని సాహిత్యాన్ని ఆకలింపు చేసుకున్నారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ జాతీయ సాహిత్య సదస్సు మొదటి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ విమర్శకులు ముఖ్య ప్రసంగీకులు గుంటూరు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఏండ్లూరు సాహిత్యం దళిత జాతికి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సుపరిచితమైందే వారి సాహిత్యంలో ఎందరో పరిశోధనలు తయారయ్యారని ఎన్నో ఉత్తమ రచనలు చేశారని దళిత సాహిత్యానికి చుక్కని అని కొనియాడారు. ముగింపు సెషన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దళిత సాహిత్యంలో పేరెన్నిక గన్న కవి ,రచయిత కీర్తిశేషులు ఎండ్లూరి సుధాకర్ అని కొనియాడారు. దళితుల పక్షాన బలమైన గొంతకనీ ,వారి సాహిత్యాన్ని మరింతగా ప్రజలకు విద్యార్థులకు చేరువ చేయాలని అభిప్రాయపడ్డారు ఇలాంటి సమావేశాలు మరెన్నో భయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశమంతటా జరగాలని సూచించారు. ప్రారంభ సమావేశానికి అధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి వ్యవహరించారు . ప్రత్యేక అతిధులుగా ప్రొఫెసర్ కాసిం , మువ్వా శ్రీనివాస్ రావు, అప్సర్ , విశిష్ట అతిధులుగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ కే ప్రతాపరెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ఎం కుమార్ పాల్గొని మాట్లాడారు. మరొక అతిథి పోనుగోటి కృపాకర్ మాదిగ విచ్చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమ నిర్వాహకులు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ చేకూరి రమేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, లెక్చరర్ పేరెల్లి శ్రీను, నిర్వాహకులుగా వ్యవహరించి సభను ముందుండి నడిపించుటలో తోడ్పాటున అందించారు . ఈ వేదిక పైనుండి అనేక పుస్తకాలను ఆవిష్కరించారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
శుక్రవారం 23, జనవరి 2026

# బీఆర్ఎస్ వి ఎన్నికల డ్రామాలు తప్ప చేసేది ఎం ఉండదు

**100 పడకల ఆసుపత్రి నిర్మాణం విషయంలో చిత్త శుద్దితో ఉన్నాం**

**గత 10 సంవత్సరాల పాలనలో ఎం అభివృద్ధి చేశారని మున్సిపాలిటీ ఎన్నికలకు వస్తున్నారు**

**బీ.ఆర్.ఎస్ పాలనలో ఏ కార్యాలయాలు, వసతి గృహాలు నియోజకవర్గం కేంద్రంలో నిర్మించారో తెలుపండి..?**

**ఇన్ని రోజులుగా అభివృద్ధి పై చర్చలకు రాని బి.ఆర్.ఎస్ నాయకులు**

**నేడు అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని బహిరంగ చర్చకు సిద్ధమా అనడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది**

**మీ స్థాయి మండల లీడర్లు సైతం స్పందించని స్థాయి ఓ ఎమ్మెల్యే కి సవాల్ విసిరెంత కాదు**

**దమ్ముంటే రండి మీ 10 ఏండ్లు పాలన, కాంగ్రెస్ 2 ఏండ్ల అభివృద్ధి పాలనపై నియోజకవర్గ సెంటర్ లో చర్చకు సై**

**నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్,యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట ఉపాధ్యక్షుడు కుల్లా యాకాంతం**



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 22,తరంగాలు: వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికలు వస్తే తప్ప బయటకు రాని వ్యవస్థ బీ.ఆర్.ఎస్ నాయకత్వంలోనే కాదు గ్రామస్థాయి నాయకులకు పాకిందని అందుకే ఎన్నికలు వస్తున్నాయంటే చాలు ప్రజలకు తప్పుడు ప్రచారాలను చేరవేయడమే పనిగా పెట్టుకొని ప్రెస్ మీట్ లు పెట్టడం అనవసర ప్రకటనలు చేసి నానాటికి మరింత దిగజారి పోతున్నారని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. బీఆర?స్ నాయకులు వర్ధన్నపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ను చర్చకు సిద్ధమా అంటూ ప్రకటించిన ప్రకటనపై స్పందింస్తూ రాష్ట్రంలో గత 10 ఏండ్లు నిరంకుశ పాలన భరించిన ప్రజలు కోలుకోని దెబ్బతీసి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా బీఆర?న్ నాయకులకు బుద్ధి రావడం లేదని యాకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్తశుద్ధితో తనపై నియోజకవర్గ ప్రజలు 'పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తున్నారన్నారు. కేవలం ఈ ప్రాంత అభివృద్ధిని మాత్రమే కాంక్షించే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మీలా ఎన్నికల డ్రామాలు చేయకుండా కేవలం అభివృద్ధి మీదే దృష్టి పెట్టారు కాబట్టే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా ప్రధానంగా సామాన్యుల చిరకాల కోరిక అయిన పక్కా ఇండ్ల నిర్మాణం ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అన్ని వర్గాల్లో సామాన్యులనే గుర్తించి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..?వర్ధన్నపేట మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్న శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పక్షాన బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మేము సిద్ధంగా ఉన్నాం... దమ్ముంటే నిజమైన అభివృద్ధి ఎవరు చేశారో ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి చిత్తశుద్ధి ఉంటే పనికిరాని వ్యాఖ్యలు చేసిన బీఆర?స్. నాయకులు తమ వ్యాఖ్యలను ఆధారాలతో నిరూపించడానికి చర్చకు రావాలని యాకాంతం అన్నారు. కాబట్టి మీరు చెప్పే కళ్ళబొల్లి మాటలను వర్ధన్నపేట పట్టణ ప్రజలు నమ్మరని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురేవేసి శాసనసభ్యులు నాగరాజుకి కానుకగా ఇస్తామని యాకాంతం అన్నారు.

# వర్ధన్నపేట గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

**100 పడకల ఆసుపత్రిపై మాజీ మంత్రివి పచ్చి అబద్ధాలు**

**ఎర్రబెల్లి పగటి కలలు మానుకోవాలి**

**మనమరాలు వయసున్న యశస్విని రెడ్డి చేతిలో ఓడిపోయిన సిగ్గురాలేదు**

**వయసు పైబడడంతో ఎర్రబెల్లికి మతిస్థిమితం కోల్పోయింది**

**ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు దయాకర్ రావును పిలిచి బట్టలు పెడతాం**



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 22,తరంగాలు: త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమరాలు వయసున్న యశస్విని రెడ్డి చేతిలో ఓడిపోయిన కూడా ఎర్రబెల్లి దయాకర్ రావుకు సిగ్గురాలేదని అన్నారు. రాజకీయ లబ్ది కోసం అసత్య ప్రచారం చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. మూడుసార్లు వర్ధన్నపేటలో ఎమ్మెల్యేగా గెలిచి మాజీ మంత్రిగా వర్ధన్నపేటకు మీరు చేసింది ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు.గత బీఆర?స్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని శేఖర్ రావు విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి, ఆ గృహప్రవేశ కార్యక్రమాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లిని ముఖ్య అతిథిగా పిలుస్తామని, ఆయనకు నూతన వస్త్రాలు పెట్టి మరీ కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూపిస్తామని ఎద్దేవా చేశారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నది ఇందిరమ్మ రాజ్యమేనని ఆయన స్పష్టం చేశారు.వర్ధన్నపేటలో 100 పడకల ఆసుపత్రి దారి మళ్లుతోందన్న వార్తల్లో ఏమాత్రం సత్యం లేదని, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో భూ కేటాయింపుల్లో ఉన్న సాంకేతిక లోపాలను సరిదిద్ది, ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా శాశ్వత ప్రాతిపదికన ఆసుపత్రిని నిర్మిస్తున్నామని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని ఎర్రబెల్లి, ఇప్పుడు రాజకీయ ఉనికి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీపై హస్తం జెండా ఎగరడం ఖాయమని అన్నారు.12 వార్డులకు 12 గెలుస్తామని బీఆర?స్ నాయకులు చెప్పుకోవడరచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండానే అని శేఖర్ రావు ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో జరిగిన అవినీతిని ప్రజలు ఇంకా మర్చిపోలేదని, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర?స్?కు చెంపదెబ్బ తప్పదని హెచ్చరించారు. ఎవరో కొందరు పాత నాయకులకు కండువాలు కప్పినంత మాత్రాన క్షేత్రస్థాయిలో ఉన్న కాంగ్రెస్ బలాన్ని తగ్గించలేరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, చిటూరి అశోక్ ,అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ,మైస సురేష్ కుమార్ తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పవిత్ర రంజాన్ మాసం వేడుకల**

## నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్,**





మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి.22, తరంగాలు:రంజాన్ మాసం వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుండి మార్చి 18 వరకు పవిత్ర రంజాన్ మాసం జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం కల్పించే మసీద్ల సుందరీ కరణ, లైటింగ్ త్రాగునీరు తదితర నిర్వహణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో స్థానిక అధికారులు సానిటేషన్ తదితర అంశాలను తనిఖీ చేసుకోవాలని, భద్రత కల్పించాలని, అన్ని విభాగాల సమన్వయంతో పండుగ విజయవంతం చేయుటకు కృషి చేయాలని ఆయన సూచించారు, ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డి.ఎస్.పి తిరుపతిరావు,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు, మసీద్ కమిటీ ఇలా అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, ముస్లిం మత పెద్దలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్

**బాధిత కుటుంబానికి రూ.2 లక్షల**


**50 వేల ఎల్ఓసి కాపీని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



హన్మకొండ ప్రతినిధి, జనవరి 22,తరంగాలు: హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని హసన్పర్తి గ్రామానికి చెందిన పిథిమి నాగమణి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.2,50,000(రెండు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన ఎల్ఓసి కాపీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ ఎల్ఓసి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే ఎల్ఓసిల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితురాలు పిథిమి నాగమణి కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, 66 డివిజన్ వీసం సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచి పుల్ల రవీందర్, గారిగా రాజు, జన్ను అశోక్, జన్ను రమేష్, రమంచ ఐలయ్య,మార్కెట్ డైరెక్టర్ జాడి రాజీవ్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ కార్యక్రమం పటిష్టంగా అమలు చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ ప్రతినిధి, జనవరి 22,తరంగాలు: కిషోర బాలికలు, బాలుర కోసం చేపడుతున్న స్నేహ కార్యక్రమం పటిష్టంగా అమలు చేయడంపై అధికారులు దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో డిఆర్డిఏ సెర్ప్ ఇందిరా మహిళా శక్తి మిషన్ లో భాగంగా స్నేహ కార్యక్రమం నిర్వహణపై జిల్లా కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయడంపై వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కిషోర బాలికలు, బాలుర కోసం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా 15-18 సంవత్సరాల వయసున్న కిషోర బాలబాలికలకు కౌన్సిలింగ్ నిర్వహించాల న్నారు. కిషోర బాలికలు,బాలురకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లోనూ స్నేహ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో స్నేహ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. బాలబాలికలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ఏమేమి కావాలో ముందుగా అధికారులు గుర్తించాలన్నారు. చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్, పోక్సో చట్టాలపై అధికారులు అవగాహన కార్యక్రమలు నిర్వహించాలన్నారు. స్నేహ కార్యక్రమంపై సంవత్సర కాలానికి సంబంధించి ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను కిషోర బాలికలు, బాలురకు స్నేహ కార్యక్రమం ద్వారా కలిగే ప్రయోజనాలను, స్నేహ కమిటీల ఏర్పాటు సంబంధించిన వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. , బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ క్రీడల అధికారి అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మెప్మా డీఎంసీ రజిత రాణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ మదన్ మోహన్ రావు, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డీఆర్డీఏ డీపీఎం పద్మప్రియ, ఇతర అధికారులతో పాటు సర్వోదయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కవిరాజ్, ఇందిర, తరుణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కవిత, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పరిరక్షణే ధ్యేయం

**22 భాషల భారీ బ్యానర్?తో వినూత్న అవగాహన ర్యాలీ- ర్యాలీలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, సామాజిక వేత్తలు ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ సి.హెచ్. భద్ర**

హన్మకొండ ప్రతినిధి, జనవరి 22,తరంగాలు : మేడారం మహాజాతర పవిత్రతను, అక్కడి అటవీ సంపదను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రపంచ పర్యావరణ సంస్థ (వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజషన్) ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ అవగాహన ర్యాలీతో పాటు ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ కోసం భారత రాజ్యాంగం గుర్తించిన 22 భాషల్లో రూపొందించిన భారీ క్లాత్ బ్యానర్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రహిత మేడారం కోసం ఇచ్చిన సందేశం ప్రజలను ఆలోచింపజేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పాల్గొని, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలను అభినందించారు. మేడారం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారుప్లాస్టిక్ రహిత మేడారం జాతరకు పిలుపుఈ నెల 28 నుండి 31 వరకు ములుగు జిల్లా తాడువాయి మండలంలో జరగనున్న ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరను పూర్తిగా 'ప్లాస్టిక్ రహిత' జాతరగా మార్చాలని నిర్వాహకులు పిలుపునిచ్చారుఈ కార్యక్రమాన్ని సామాజికవేత్త, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అడవిని, అటవీ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు అడవిలో వదిలివేయకూడదని కోరారు.అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్. భద్ర మాట్లాడుత"గత 14 సంవత్సరాలుగా మా సంస్థ మేడారంలో ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంతరం పనిచేస్తోంది. ఈసారి జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో, పర్యావరణానికి హాని చేయని వస్త్రంతో 22 భాషల్లో నినాదాలు రాసిన భారీ బ్యానర్?ను రూపొందించాం. ఇది చరిత్రలో నిలిచిపోతుంది" అని అన్నారుకోట్లాది ప్లాస్టిక్ వ్యర్థాలతో మేడారానికి ముప్పుఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ"ఈసారి జాతరకు







సుమారు 2.5 నుంచి 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్కరు సగటున 10--20 ప్లాస్టిక్ కవర్లు లేదా బాటిళ్లు వాడితే, 10 నుంచి 15 కోట్ల ప్లాస్టిక్ వ్యర్థాలు అడవిలో చేరే ప్రమాదం ఉంది. ఇది మేడారం అడవిని కాలుష్య కాసారంగా మారుస్తుంది. భక్తులు బాధ్యతగా ప్లాస్టిక్?ను త్యజించి అడవి తల్లిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది" అని ఆవేదన వ్యక్తం చేశారవిద్యార్థుల నినాదాలతో మారుమోగిన ప్రాంతఈ ర్యాలీలో కాకతీయ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని"సేవ్ మేడారం -- క్లీన్ మేడారం -- గ్రీన్ మేడారం "అంటూ నినాదాలు చేయగా, ఆ ప్రాంతమంతా పర్యావరణ సందేశంతో మారుమోగింది.ఈ కార్యక్రమంలోకాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న, ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఏనుగుల రాంప్రసాద్,దయాప్రసాద్,సామాజిక కార్యకర్త చంద్రప్రకాష్, జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం యువరాజ్, రోషన్ గైక్వాడ్, బాగడి రమేష్, అనికేత్, సంస్థ అంబాసిడర్ అద్విత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

వరంగల్ ప్రతినిధి, జనవరి 22,తరంగాలు : వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి శాస్త్రవేత్తలతో సమావేశమై, వ్యవసాయ పరిశోధనల ప్రగతి, రైతులకు అందిస్తున్న సాంకేతిక సహాయం, కొత్త పంటల అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా పత్తి, వరి వంటి అవసరమైన పంటల సాగు వివరాలు, పంటలు లాభసాటిగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై శాస్త్రవేత్తల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలను మరింత ప్రయోజనకరంగా రూపొందించాలని, శాస్త్రవేత్తలు--రైతుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే పరిశోధన ఫలితాలు నేరుగా రైతుల వరకు చేరాల్సిన అవసరం ఉందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే వరంగల్?లోని టెక్స్టైల్ రంగానికి అనుసంధానంగా ఇక్కడ పండించిన పత్తిని వినియోగించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉద్యానవన పంటలైన మిర్చి, మామిడి, పసుపు, పత్తి తదితర పంటలపై పరిశోధనలు వరంగల్ ప్రాంతంలో జరిగేలా ప్రతిపాదనలు అందిస్తే, వాటిని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యేలా కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పండిస్తున్న పత్తి, వరి అవశేషాలను తగలబెట్టకుండా నేలలోనే




కలియదున్ని సేంద్రియ ఎరువుగా మార్చే విధంగా షెడ్డర్ తో పాటు మల్చర్ లను రైతులకు అందుబాటులో తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని ఎంపీ తెలియజేసారు. అనంతరం అక్కడ కొనసాగుతున్న వివిధ పంటల పరిశోధనలను డాక్టర్ కడియం కావ్య స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఉమా రెడ్డి, అగ్రికల్చర్ కాలేజీ ప్రిన్సిపల్ రవీందర్ నాయక్, శాస్త్రవేత్తలు, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.





## హనుమకొండ నుండి మేడారానికి హెలికాప్టర్ ప్రయాణం

**హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో హెలికాప్టర్ సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




హనుమకొండ ప్రతినిధి, జనవరి 22,తరంగాలు : మేడారం దర్శనానికి వెళ్లే భక్తుల కోసం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ప్రయాణ సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో మేడారం భక్తుల కోసం ఏర్పాటుచేసిన హెలికాప్టర్ సేవలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టూరిజం డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండలో మేడారం జాతరకు సంబంధించి హెలికాప్టర్ రైడ్ ప్రారంభించినట్లు తెలిపారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం నుండి ఒక హెలికాప్టర్, మేడారంలో మరొక హెలికాప్టర్ ఉంటుందని అన్నారు. మేడారం వెళ్లే భక్తుల కోసం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి మేడారానికి, తిరిగి హనుమకొండ చేరేవరకు ఒక్కరికి రూ. 31వేలు చార్జ్ చేస్తారని అన్నారు. ఐదు నుండి ఏడు నిమిషాల వరకు జాయ్ రైడ్ కోసం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. హెలికాప్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హెలికాప్టర్లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, సూర్య కిరణ్, సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు జాయ్ రైడ్ చేశారు.

మేడారం మహా జాతరకు హెలికాప్టర్ సర్వీస్..

ములుగు జిల్లా యంత్రాంగం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు 2026 మేడారం మహా జాతర సందర్భంగా భక్తులకు హెలికాప్టర్ సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. మేడారం జాతర సందర్భంగా ఈ నెల 31 వరకు హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి మేడారం వరకు, విఐపి దర్శనం తర్వాత మేడారం నుంచి హనుమకొండ వరకు ప్రయాణ సౌకర్యం.టికెట్ ధరలు: ఒకరికి రూ.35,999 (రౌండ్ ట్రిప్).జాయ్?రైడ్: మేడారం జాతరను ఆకాశం నుంచి 6-7 నిమిషాలు వీక్షించడానికి ఒకరికి రూ.4,800.స్పెషల్ ఆఫర్: జనవరి 23 వరకు బుకింగ్ చేస్తే రూ.30,999; 24 తేదీ నుంచి రూ.35,999.కొత్తగా రూపొందించిన మేడారం టెంపుల్ సౌకర్యార్థం ఒక హెలికాప్టర్ రౌండ్ ట్రిప్?కు, రెండవది జాయ్?రైడ్?కు ఏర్పాటు. గత 10 సంవత్సరాలుగా సేవలందిస్తున్న థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది.బుకింగ్ వివరాలు:ఫోన్: 9676320139, 8530004309, 7660939509

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**కమలాపూర్ మండలం ఉప్పల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

హనుమకొండ ప్రతినిధి, జనవరి 22,తరంగాలు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి నమోదు, ల్యాబొరేటరీ, ఇన్ పేషంట్ వార్డ్, ఇతర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారని, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్





పద్మశ్రీ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబొరేటరీ లో ఏయే పరీక్షలను నిర్వహిస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఓపి సేవలు, గర్భిణీలకు అందించే వైద్య సేవలు, కుక్క కాటుకు సంబంధించిన కేసుల రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. గర్భిణీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏయే టెస్టులను నిర్వహిస్తున్నారని మెడికల్ ఆఫీసర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారా అని, టీబీ నియంత్రణకు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెస్టులు తక్కువగా ఉండటంపై కలెక్టర్ ఆరా తీశారు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో టెస్టులు చేయలేకపోయామని, ఇటీవలనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ల్యాబ్ టెక్నీషియన్ ను కేటాయించడంతో అవసరమైన వారికి టెస్టులను చేస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ కలెక్టర్ కు వివరించారు. ఆరోగ్య కేంద్రంలో అవసరం మేరకు వివిధ రకాల టెస్టులను మెరుగుపరుస్తామని కలెక్టర్ కు తెలియజేశారు. అక్కడికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు. ఇన్సులిన్ అవసరం మేరకు ఇవ్వాలని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్సులిన్ కొరత లేదని, షుగర్ పేషెంట్లకు సరిపోను ఇన్సులిన్ ఇస్తున్నట్లు డాక్టర్ పద్మశ్రీ తెలియజేశారు. ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవలు నిమిత్తం వచ్చే రోగులకు అవసరమైన మేరకు టెస్టులను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



తరంగాలు
జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
శుక్రవారం 23, జనవరి 2026

# వర్ధన్నపేటలో నూతన ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 22,తరంగాలు : వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోసి శ్రీకారం చుట్టి,



ఇటీవల నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లకు వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిబ్బన్ కటింగ్ చేసి గృహప్రవేశాలు నిర్వహించారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్న 11వ డివిజన్?కు చెందిన కుదురుపాక మాదవి (భర్త: ప్రసాద్), షహనాజ్ ఖాతూన్, 10వ డివిజన్?కు చెందిన బిర్రు నర్సమ్మ (భర్త: ఉప్పలయ్య), 3వ డివిజన్?కు చెందిన కొండేటి స్వరూప (భర్త: రాజు), కొండేటి శిరీష (భర్త: బాబు) లకు ఎలాంటి అదనపు భారం పడకుండా, ప్రజా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఆస్ట్రానిక్ కంపెనీ ద్వారా "కొరియన్ టెక్నాలజీ" పద్ధతిలో, ప్రభుత్వం అందించే రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గారు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు.అనంతరం, 12వ డివిజన్?కు చెందిన విలాసారపు అనూష--వెంకట్, మట్టపెల్లి అనిత--సుధాకర్ ల నూతన ఇందిరమ్మ ఇండ్లకు రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా గృహప్రవేశం చేయించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు , మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్మిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తూల్ల రవి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు మైస సురేష్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, ఆస్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






పనుల్లో వేగం పెంచి నిర్దేశిత

# గడువులోగా పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి**



వరంగల్ ప్రతినిధి, 22 జనవరి, తరంగాలు:జిల్లా కలెక్టరేట్?లో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,వైస్ ఛైర్పర్సన్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి జిల్లాలో పలు అభివృద్ధి పనులపైసంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్డు సంబంధించిన పెండింగ్ చెల్లింపులపై సమీక్షించి, సంబంధిత శాఖలు వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలన్నారు. రోడ్డు పనుల విషయంలో ఫేజ్--1లో పూర్తైన పనుల పురోగతిని పరిశీలించి, ఫేజ్--2లో రోడ్ల నిర్మాణానికి భూసేకరణకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్నవరంగల్ బస్ స్టాండ్? పనుల పురోగతి సమీక్షించి పనుల్లో వేగం పెంచి నిర్ధేశిత గడువులోగా పూర్తిచేయాలన్నారు. ఉర్సు గుట్ట సుందరీకరణ పనులను, దామెర చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు వేగవంతం చేయాలని అన్నారు.పాకాల సరస్సులో కొనసాగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి, మరింత అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

## ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి



వరంగల్:చీఫ్ ప్లానింగ్ అధికారులతో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సమీక్ష సమావేశంపార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనింఅభివృద్ధి పనులకు 8 కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు ఇచ్చాంఅడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ ఇచ్చిన మూడు నెలల లోపు పనులు ప్రారంభించాలిలేదంటే పనులు రద్దు చేయండిఎంపీ నిధుల నుండి ఇచ్చిన ప్రతి అభివృద్ధి పురోగతి పనులు పబ్లిక్ డొమైన్ లో ఉండాలిటెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలిప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయఅభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలివరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యప్రజా ప్రయోజనమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గురువారం హనుమకొండ కలెక్టరేట్?లోని ఎంపీ ఛాంబర్?లో చీఫ్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధుల నుండి మొత్తం రూ. 8 కోట్ల 30 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చిన తేదీ నుంచి మూడు నెలల లోపు పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో పనులు రద్దు చేయాలని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఎంపీ నిధుల ద్వారా చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించిన పురోగతి వివరాలు తప్పనిసరిగా పబ్లిక్ డొమైన్?లో ఉంచాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి టెక్నికల్ సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు.నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, ఆరోగ్యం, విద్య వంటి రంగాలతో పాటు ప్రజలకు ప్రత్యక్షంగా మేలుచేసే కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత కాలపరిమితిలోనే పనులు పూర్తయ్యేలా కఠినంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అధికారులు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, పెండింగ్ ప్రాజెక్టుల స్థితి, భవిష్యత్తులో అమలు చేయనున్న ప్రణాళికలను ఎంపీకి వివరించారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చీఫ్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ రెడ్డి, చంద్రకళ, కొట్యా నాయక్, బాబురావు, పంచాయతీరాజ్ అధికారులు ఆత్మా రామ్, రమేష్ బాబు, కిషన్, సతీష్ బాబు, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఈడబ్ల్యూఐడిసీ అధికారి కిషన్, డిడబ్ల్యుఓ రాజమణి, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TEL-TEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com